క్లుప్తంగా

పేకాటరాయుళ్ల అరెస్ట్

రామన్నపేట : ఇంతేజార్‌గంజ్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని దేశాయిపేట ప్రాంతంలో పేకాట ఆడుతున్న నలుగురిని అరెస్ట్ చేసినట్లు టాస్క్‌ఫోర్స్ ఏసీపీ మధుసూదన్ తెలిపారు. కొత్తవాడకు చెందిన దేవర రాము, బయ్య సాంబ, రాగం ఆదినారాయణ, కర్రె రవిలను అరెస్ట్ చేసి వీరి నుంచి నాలుగు సెల్‌ఫోన్లు రూ. 4750 నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. గొండ అనిల్‌కుమార్, పూర్ణచందర్, పవన్ పరారీలో ఉన్నట్లు తెలిపారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకోవాలి



వరంగల్ : విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకుని వాటి సాధనకు నిరంతరం కృషి చేయాలని శ్రీమేధా కాలేజీ చైర్మన్, రిటైర్డ్ ప్రొఫెసర్ వెంకటనారాయణ అన్నారు. నర్సంపేట రోడ్డు ఎల్బీనగర్‌లోని శ్రీమేధా జూనియర్ కాలేజీలో ఫ్రెషర్స్ డే వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థుల ఆటపాటలు పలువురిని ఆకట్టుకున్నాయి. వేడుకల్లో డైరెక్టర్ కార్తీక్ గౌడ్, వీరన్నగౌడ్, నగేష్ గౌడ్, హరీష్ పాల్గొన్నారు.

నరేష్‌పై దాడి చేయడం సరికాదు



ఖిలా వరంగల్: అయ్యప్ప స్వాములు నాస్తిక వాది బైరి నరేష్‌పై ద్వేషం పెంచుకుని దాడులు చేయడం సరికాదని, ఏటూరు నాగరంలో అతనిపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని అంబేడ్కర్ వాది మైదం సంజీవ తెలిపారు. మంగళవారం ఖిలావరంగల్ పడమరకోట అంబేడ్కర్ విగ్రహం వద్ద అంబేడ్కర్ వాదులు నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. నాస్తికుడైన నరేష్‌ను అయ్యప్ప స్వాములు క్షమించి వదిలేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో రవన్న, భిక్షపతి, సుద్దాల నాగరాజు, తీగల జీవన్, కృష్ణ, శ్రీనివాస్, విజయ్, ప్రేమ్‌సాగర్, సాగర్, చేరాలు, పాల్గొన్నారు.

పరిశోధనపత్రం సమర్పణ



కేయూ క్యాంపస్: తమిళనాడు రాష్ట్రం వెల్లూరులోని వెల్లూరు ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో గత నెల 28, 29, 30 తేదీల్లో నిర్వహించిన ఇండియన్ సోషియాలజికల్ సొసైటీ 48వ ఆల్ ఇండియా కాన్ఫరెన్స్‌లో కాకతీయ యూనివర్సిటీ సోషియాలజీ విభాగం ప్రొఫెసర్ కుంట అయిలయ్య తన పరిశోధన పత్రాన్ని సమర్పించారు. ది క్రైసిస్ ఆఫ్ ది 21 సెంచరీ అండ్ దివే ఫార్వర్డ్ అనే అంశంపై పత్రాన్ని సమర్పించారు. అలాగే రిలేషన్ బిట్వీన్ మార్బిడిటీ అండ్ వుయినరేబుల్ గ్రూప్స్ అనే అంశంపై నిర్వహించిన టెక్నికల్ సెషన్‌కు అయిలయ్య అధ్యక్షత వహించారు.

రేపు వరద దత్తక్షేత్రంలో అనఘాష్టమి వ్రతం

హన్మకొండ కల్చరల్ : వరంగల్ ములుగురోడ్‌లోని శ్రీగణపతి సచ్చిదానంద వరద దత్తక్షేత్రంలో మార్గశిర బహుళ అష్టమి గురువారం వెయ్యి మంది జంటలతో సామూహిక అనఘాష్టమి వ్రతాలను నిర్వహిస్తున్నామని దత్త క్షేత్రం ట్రస్ట్ సభ్యులు వైవీ వామనరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. దత్తపీఠం ప్రచారక్ కొక్కుల రాజేంద్రప్రసాద్ అధ్వర్యంలో ఉదయం 10 గంటలకు సామూహిక వ్రతాలు ప్రారంభమవుతాయన్నారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొనాలని కోరారు.

పెట్రోల్ బంకులు బంద్ అంటూ ప్రచారం

ఖిలా వరంగల్: దేశ వ్యాప్తంగా 3 రోజుల పాటు పెట్రోల్ బంకులు బంద్ అని, బుధవారం నుంచి పెట్రోల్ బంక్‌లు మూత బడనున్నాయని సోషల్ మీడియాలో ప్రచారం చక్కర్లు కొడుతుంది. దీంతో ఆందోళన చెందిన వాహనదారులు మంగళవారం సాయంత్రం పెట్రోల్ బంకులకు పరుగులు పెట్టారు. పెట్రోల్ బంకు ప్రాంగణాల్లో భారీ క్యూలైన్‌తో వందలాది వాహనాలు కనిపిస్తున్నాయి. పెట్రోల్ బంకులు బంద్ అనేది వాస్తవం కాదు. తెలంగాణ సహపలు ప్రాంతాల్లో పెట్రోల్ ట్యాంకర్లు యజమానులు సమ్మెకు దిగారు. దీంతో బంకుల్లో ఇంధన కొరత ఏర్పడనుందని ఊహాగానాలు వెల్లువెత్తాయి. అయితే తాము సమ్మె విరమించామని ఇప్పటికే ట్యాంకర్ల యజమానులు ప్రకటించినా పెట్రోల్ బంకుల వద్ద వాహనదారులు బారులుదీరి కనిపించారు.

మంత్రి, కలెక్టర్లకు శుభాకాంక్షల వెల్లువ

వరంగల్ : రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు దంపతులను మాజీ ఎమ్మెల్యే దొనేపూడి రమేష్‌బాబు మంగళవారం హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. పూల బోకె అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

మార్కెటింగ్ డైరెక్టర్‌కు..

రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ జి లక్ష్మీబాయిను హైదరాబాద్‌లోని మార్కెటింగ్ శాఖ కార్యాలయంలో మార్కెట్ కమిటీ ఉద్యోగుల సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు జన్ను భాస్కర్ అధ్వర్యంలో ఉద్యోగులు మంగళవారం కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కలిసిన వారిలో ఉద్యోగ సంఘం నాయకులు జి. రెడ్డి నాయక్, ఎండి. షరీఫ్, అశోక్, రాజేందర్ ఉన్నారు. వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్యను వరంగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి కె. సంగయ్య మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్‌కు పూలబొకె అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో మార్కెట్ గ్రేడ్ కార్యదర్శి బియాబాని, మార్కెట్ ఉద్యోగుల సంఘం కార్యదర్శి ఎం.శివకుమార్ తదితరులు ఉన్నారు.

కమిషనర్‌కు అధికారుల శుభాకాంక్షలు

వరంగల్ అర్బన్ : గ్రేటర్ వరంగల్ కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషాను అధికారులు బల్దియా ప్రధాన కార్యాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పలువురు అధికారులు నోట్‌బుక్స్, పెన్నులు, బెడ్ షీట్లు పంపిణీ చేయగా, వరంగల్ డీటీవో కు మార్ అఫ్రీన్ సిద్దిఖీ, బల్దియా ఎస్ఈలు కృష్ణరావు, ప్రవీణ్ చంద్ర, తదితరులు కలిశారు.

హనుమకొండ కలెక్టర్‌కు..

హన్మకొండ అర్బన్ : హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్‌ను వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పేద విద్యార్థులకు అందజేసేందుకు నోట్ పుస్తకాలను కలెక్టర్ అందజేశారు. ట్రైనీ కలెక్టర్ శ్రద్ధా శుక్తా, రెడ్ క్రాస్ ప్రతినిధి ఈ.వి శ్రీనివాస్‌రావు, పాల్గొన్నారు. తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఉమ్మడి వరంగల్ జిల్లా కోఆర్డినేటర్ ఎన్నమనేని జగన్‌మోహన్‌రావు అధ్వర్యంలో నాయకులు జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, అదనపు కలెక్టర్‌లు రాధిక గుప్తా, మహేందర్‌జీలను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. టీజీఏ నాయకులు ప్రవీణ్‌కుమార్, హరిప్రసాద్, వేణు, తదితరులు ఉన్నారు.

కలెక్టర్‌ను కలిసిన టీఎన్జీవోస్ నాయకులు

టీఎన్జీవోస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజేందర్ అధ్వర్యంలో కలెక్టర్ సిక్తా పట్నాయక్‌ను నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



వరంగల్ : మంత్రి కొండా సురేఖ దంపతులకు పూలబొకే అందజేస్తున్న రమేష్‌బాబు



వరంగల్ అర్బన్ : కమిషనర్‌కు నోట్‌బుక్స్ అందజేస్తున్న బల్దియా ఇంజినీర్లు



హన్మకొండ: ఎన్పీడీసీఎల్ సీఎండీకి మొక్క అందజేస్తున్న గిరిజన విద్యుత్ ఉద్యోగులు



హన్మకొండ అర్బన్ : కలెక్టర్ సిక్తా పట్నాయక్‌కు నోట్ బుక్స్ అందజేస్తున్న ఎమ్మెల్యే నాయిని

అనాథ ఆశ్ర మం, బడి పిల్లలకు అందజేస్తున్న బుక్స్, బ్యాగ్‌లు, పెన్నులు పంపిణీ చేశా రు.

టీఎస్ ఎన్పీడీసీఎల్ సీఎండీని కలిసిన ఉద్యోగ సంఘాల నాయకులు

హన్మకొండ: టీఎస్ ఎన్పీడీసీఎల్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కర్నాటి వరుణ్ రెడ్డిని విద్యుత్ ఉద్యోగ సంఘాల నాయకులు కలిశారు. మంగళవారం హనుమకొండ నక్కలగుట్టలోని టీఎస్ ఎన్పీడీసీఎల్ ప్రధాన కార్యాలయంలో సీఎండీని ఇంజినీర్స్ అసోసియేషన్, ఉద్యోగ సంఘాల నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు, మొక్కలు, నోట్ బుక్స్ అందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో గిరిజన విద్యుత్ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఎన్పీడీసీఎల్ శాఖ అధ్యక్షుడు వాలు నాయక్, కార్యదర్శి అజ్మీర శ్రీరాం నాయక్, సలహాదారులు సదర్‌లాల్, బీకంసింగ్, తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

● ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి

హన్మకొండ అర్బన్ : అర్హులైన ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందించేందుకే రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన కార్యక్రమం అమలు చేస్తుందని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం నగరంలోని 49వ డివిజన్ సుబేదారిలోని వాటర్‌ట్యాంక్ వద్ద ఏర్పాటు చేసిన ప్రజాపాలన కార్యక్రమాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలను ఖచ్చితంగా అమలు చేస్తుందన్నారు. అర్హులైన ప్రజలందరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దరఖాస్తులు చేసుకొని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ఏనుగుల మానస రాంప్రసాద్, కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు నాగపురి దయాకర్, కట్ల రఘుపాల్‌రెడ్డి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

వేతనాలు పెంచాలని వినతి



ప్రజాపాలనలో దరఖాస్తును స్వీకరిస్తున్న ఎమ్మెల్యే

చాలీచాలని వేతనాలతో వైద్య సేవలు అందిస్తున్న తమకు వేతనాలు పెంచి ఆదుకోవాలని ఆరోగ్యమిత్రలు, ఆశా వర్కర్లు, అర్బన్ పీహెచ్‌సీ ఏఎన్ఎంలు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డిని కోరారు. మంగళవారం ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా సుబేదారికి వచ్చిన అయనను వారు కలిసి తమ సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని విన్నవించారు. కలిసిన వారిలో ఆరోగ్యశ్రీ, ఆరోగ్య మిత్ర సిబ్బంది ఆశావర్కర్లు పాల్గొన్నారు.

అవసరమైతే గడువు పొడిగిస్తాం

● వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్.నాగరాజు

హసన్‌పర్తి : అవసరమైతే మరో నాలుగు రోజులు దరఖాస్తుల స్వీకరణ గడువు పొడిగిస్తామని వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు అన్నారు. మండలంలోని సూదన్‌పల్లి, నాగారం గ్రామాల్లో జరిగిన ప్రజాపాలన గ్రామసభల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దరఖాస్తుల కోసం ఆగం కావొద్దన్నారు. అర్హులైన వారందరి నుంచి దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు. ఇంటిలో నలుగురు అన్నదమ్ములు వేర్వేరుగా ఉన్న వారందరూ దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఫాంలో ఖచ్చితమైన వివరాలు పొందపర్చాలన్నారు.

వ్యవసాయ కూలీలకు వద్దకు వెళ్లి...

నాగారం వస్తున్న క్రమంలో పొలాల్లో పని చేస్తున్న కూలీలను వద్దకు ఎమ్మెల్యే నాగరాజు వెళ్లారు. వారితో కొంతసేపు ముచ్చటించారు. అభయహస్తం గ్యారంటీలకు దరఖాస్తులు చేసుకున్నారా అని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట నాగారం, సూదన్‌పల్లి సర్పంచ్‌లు అరుణ్, శ్రీనివాస్‌రెడ్డి, డిప్యూటీ తహసిల్దార్ రహీం, ఎంపీడీఓ రామకృష్ణ,



హసన్‌పర్తి : మాట్లాడుతున్న ఎమ్మెల్యే నాగరాజు

కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పింగిలి వెంకట్రామ్ నర్సింహారెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తిరుపతి, ఎస్. సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన ఐద్వా నాయకులు

హన్మకొండ: వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్.నాగరాజును ఐద్వా జిల్లా అధ్యక్షురాలు ఆర్.జయశ్రీ, సహాయ కార్యదర్శి ఎం.రమాదేవి కలిశారు. మంగళవారం సుబేదారిలోని స్వగృహంలో వారు ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

వరంగల్‌ను ప్రథమ స్థానంలో నిలపాలి



కలెక్టర్ ప్రావీణ్యకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న తహసీల్దార్, గెజిటెడ్ అసోసియేషన్ నాయకులు

కరీమాబాద్ : నూతన సంవత్సరంలో సరికొత్త ప్రణాళికలతో జిల్లాను అన్ని రంగాల్లో ప్రథమ స్థానంలో నిలిపేందుకు అధికారులు కలిసికట్టుగా పనిచేయాలని వరంగల్ కలెక్టర్ ప్రావీణ్య సూచించారు. కలెక్టరేట్‌లో మంగళవారం నిర్వహించిన నూతన సంవత్సర వేడుకల్లో ఆమె కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం టీఎన్జీఓస్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆర్డీఓ వాసుచంద్ర, కలెక్టరేట్ ఏఓ శ్రీకాంత్, జెడ్పీ సీఈఓ రాంరెడ్డి, డీపీఆర్ఓ అయుబ్‌అలీ, బీసీ వెల్ఫేర్ అధికారి పుష్పలత, డీడబ్ల్యూఓ శారద, ఎస్సీ వెల్ఫేర్ అధికారి భాగ్యలక్ష్మి, డీపీఓ కల్పన, ఎల్‌డీఎం రాజ్, టీఎన్జీఓస్, రెవెన్యూ ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు గజ్జెల రాంకిషన్, గాజె వేణుగోపాల్, సదానందం, హేమానాయక్, దుర్గారావు, సిటీ యూనిట్ అధ్యక్షుడు రాజు, మధుచంద్ర, రవికుమార్ పాల్గొన్నారు. అదేవిధంగా తహసీల్దార్ అసోసియేషన్, జిల్లా గెజిటెడ్ అధికారుల సంఘం నాయకులు కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేశారు. తహసీల్దార్ అసోసియేషన్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు మహమ్మద్ ఇక్బాల్, నాగేశ్వర్‌రావు, రాజేష్‌గౌడ్, శ్రీనివాస్, ఫణికుమార్ పాల్గొన్నారు.

చేయూత

కాజీపేట: మండలంలోని సోమిడిలో అనారోగ్యంతో మృతి చెందిన ఓ నిరుపేద మహిళ కుటుంబానికి గ్రామస్తులు చేయూతనిచ్చారు. కుట్టు మిషన్‌పై ఆధారపడి జీవిస్తున్న మాడిశెట్టి సరళ మంగళవారం తెల్లవారుజామున అనారోగ్యంతో మృతి చెందింది. అప్పటికే ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న సరళ కుటుంబానికి ఖర్చుల కోసం కాంగ్రెస్ పార్టీ నాయకులతో పాటు గ్రామస్తులు చందాలు వేసుకుని సుమారు రూ. 40 వేలు అందించారు. మాజీ కార్పొరేటర్ సుంచు చంద్రయ్య,కుమార్‌యాదవ్ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

స్థానికులకే అవకాశం ఇవ్వాలి

హన్మకొండ: పార్టీ కోసం కష్ట పడుతున్న స్థానికులకు పార్లమెంట్‌కు పోటీ చేసే అవకాశం కల్పించాలని బీజేపీ చాంద్రాయణ గుట్ట అసెంబ్లీ నియోజకవర్గ ప్రభారీ, ములుగు జిల్లా గణపురం చెందిన జన్నె మొగిళి అధిష్టానానికి విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ తాను విద్యార్థి దశ నుంచి పార్టీ కోసం పని చేస్తున్నానన్నారు. పార్టీ కోసం అహర్నిశలు పని చేస్తున్న తనకు బీజేపీ అధిష్టానం లోక్‌సభ టికెట్ కేటాయించాలని కోరారు.

అద్దె బస్సుల యజమానుల సమస్యలు పరిష్కరించాలి



ఆర్ఎంకు వినతిపత్రం అందిస్తున్న అద్దె బస్సుల యజమానుల సంక్షేమ సంఘం నాయకులు

హన్మకొండ: ఆర్టీసీ అద్దె బస్సుల యజమానుల సమస్యలు పరిష్కరించాలని ఆర్టీసీ హైర్ బస్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు లక్కం ప్రభాకర్, వరంగల్ రీజియన్ అధ్యక్షుడు మారిపల్లి రామిరెడ్డి కోరారు. మంగళవారం హనుమకొండలోని ఆర్టీసీ వరంగల్ రీజియన్ కార్యాలయంలో ఆర్ఎం జాస్తి శ్రీలతను హైర్ బస్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు కలిశారు. ముందుగా ఆర్ఎంకు పుష్పగుచ్చం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యంతో బస్సుల్లో ప్రయాణికుల సంఖ్య పెరిగిందని, ఓవర్‌లోడ్‌లో బస్సుల కమాన్ పట్టీలు విరుగుతున్నాయని, డీజిల్ కేఎంపీఎల్ తగ్గిందని, టైర్లపై భారం పెరిగి అవి పేలిపోతున్నాయన్నారు. ఆర్ఎంను కలిసిన వారిలో హైర్ బస్ ఓనర్స్ అసోసియేషన్ నాయకులు కె.సదానందం, వెంకటేశ్వర్లు, పి.కుమార్, వి.వెంకట్ రెడ్డి ఉన్నారు.

వరంగల్ వాసవీ క్లబ్ నూతన కార్యవర్గం

వరంగల్ చౌరస్తా : వరంగల్ వాసవి క్లబ్ నూతన కార్యవరాన్ని మంగళవారం ఎన్నుకున్నారు. 28వ డివిజన్‌లోని పిన్నవారి వీధిలోని క్లబ్ కార్యాలయంలో జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా మాజీ మేయర్, సేవ శిరోమణి కేసీజీఎఫ్ గుండా ప్రకాశ్‌రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాసవి క్లబ్ అభివృద్ధికి, పేద ప్రజలకు సేవ చేయుటకు ముందుకు విచ్చేసి అనేక కార్యక్రమాలు చేయాలని నూతన కార్యవర్గానికి సూచించారు. క్లబ్ అధ్యక్షుడిగా కేసీజీఎఫ్ బెలిత వెంకటేశ్వర్లు, కార్యదర్శిగా పల్లెర్ల వీరన్న, కోశాధికారిగా గందె శ్రీనివాస్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకాశ్‌రావు తెలిపారు. కార్యక్రమంలో డిస్ట్రిక్ గవర్నర్ గంప సాంబమూర్తి, మల్యాల వీర మల్లయ్య, రవ్వ గీత, రాజగోపాల్, కిషోర్, డాక్టర్ వెంకట్ నారాయణ, నూతన్‌కుమార్, నాగభూషణం, సత్యనారాయణ, ప్రసాద్, సంతోష్ కుమార్, తదితరులు నూతన కార్యవర్గ సేవా కార్యక్రమంలో భాగంగా 40 మంది పేదలకు కుట్టుమిషన్లు పంపిణీ చేశారు.



మాట్లాడుతున్న మాజీ మేయర్ గుండా ప్రకాశ్ రావు

ఇంటింటికీ చేరుతున్న శ్రీరామ అక్షింతలు

కాజీపేట: నగరంలోని 61వ డివిజన్ చైతన్యపురి కాలనీలో మంగళవారం శ్రీరామ అక్షింతలను మహిళా భక్తులు ఇంటింటికి వెళ్లి పంపిణీ చేశారు. గోదాదేవి, పద్మావతి సమేత వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఆలయ ప్రధాన అర్చకులు రఘురామాచార్యులు ప్రత్యేక అర్చనలు జరిపించారు. మధులత ఆధ్వర్యంలో మహిళా భక్తులు పాటలు పాడుతూ ఇళ్లకు వెళ్లి అక్షింతలు అందజేశారు. కార్యక్రమంలో రామకృష్ణ కాలనీలో సంగీతా నాయుడు, ప్రగతినగర్ కాలనీలో లావణ్య, దేవీనగర్ కాలనీలో పద్మజ, గాయకురాలు శోభ తదితరులు పాల్గొన్నారు.

మడికొండ: కాజీపేట మండలం మడికొండలో మంగళవారం అయోధ్య రామమందిరం నుంచి వచ్చిన అక్షింతలను ఇంటింటికి పంపిణీ చేశారు. గ్రామంలోని వాసవి మాత, శ్రీ శివకేశవాలయం నుంచి రామభక్తులు తీసుకొని వెళ్లి ఇంటింటా పంపిణీ చేశారు.అక్షింతలతో పాటు రాముల వారి ఫొటో, కరపత్రం అందజేశారు. కార్యక్రమంలో అర్చకులు విష్ణు వర్ధనాచార్యులు, మంత్రవాది వెంకట ప్రసాద్, ఆవాల నరోత్తమ్‌రెడ్డి, పానుగోటి వెంకట్‌రావు, గడ్డం మహేందర్, సురేష్, శివ, సూర్యప్రకాష్, సురేష్, ధనుంజయ్, అన్వేష్, పాల్గొన్నారు.



మడికొండ : శివకేశవాలయం నుంచి అక్షింతలను తీసుకెళ్తున్న రామభక్తులు, స్థానికులు

హసన్‌పర్తి: అయోధ్య రామమందిరం అక్షింతలు ఇంటింటికి పంపిణీ కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టారు. 66వ డివిజన్ హసన్‌పర్తిలో రామజన్మ భూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం కార్యక్రమం నిర్వహించారు. కార్పొరేటర్ శివకుమార్ మాట్లాడుతూ ఈనెల 15 వరకు అక్షింతల వితరణ ప్రతి కుటుంబానికి చేరవేస్తామన్నారు.

సంక్షిప్త సమాచారం

అంగన్‌వాడీ పిల్లలకు పలకల పంపిణీ



హసన్‌పర్తి: రెండో డివిజన్ గుండ్లసింగారం ప్రాథమిక పాఠశాల ఆవరణలో నిర్వహిస్తున్న అంగన్‌వాడీ కేంద్రంలోని పిల్లలకు పలకలు, బలపాలు పంపిణీ చేశారు. రామన్నపేటలోని డాక్టర్ రాజేంద్రప్రసాద్ భారతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకుని మంగళవారం ఈ కార్యక్రమం జరిగింది. చారిటబుల్ వ్యవస్థాపకులు డాక్టర్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ నిరక్షరాస్యత నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



కాజీపేట అర్బన్ : 31వ డివిజన్ పరిధిలోని న్యూశాయంపేట పద్మశాలి సేవా సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను న్యూశాయంపేటలోని సంఘం కార్యాలయంలో మంగళవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట : ప్రతి ఏడాది మాదిరిగానే ఈ ఏడాది సైతం ఎంజీ రోడ్డులోని శ్రీఆర్యవైశ్య వాసవి మాత పరపతి సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించినట్లు శ్రీ కాసం నమశివాయ తెలిపారు. మంగళవారం వరంగల్ నగరంలోని వేణుగోపాల్‌స్వామి దేవస్థానంలో అధ్యక్షుడు ఇరుకుల రమేశ్ ఆధ్వర్యంలో క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.

విద్యార్థులకు అభినందనలు



హన్మకొండ అర్బన్ : డిసెంబర్ 28న జరిగిన సౌత్ ఇండియా మార్షల్ ఆర్ట్స్ ఓపెన్ ఆల్ స్టైల్స్ నేషనల్ చాంపియన్‌షిప్ పోటీల్లో టీం కట్టా విభాగంలో గెలుపొంది గోల్డ్ మెడల్స్ సాధించిన ఎస్ఆర్ యూనివర్సిటీకి చెందిన విద్యార్థులు రాహుల్, శ్రీమాన్ రెడ్డి, సతీష్, గౌరీశ్వర్‌లను ఎస్ఆర్ యూనివర్సిటీ డీన్ స్టూడెంట్ వెల్ఫేర్ డాక్టర్ సయ్యద్ ముస్తాక్ అహ్మద్, రిజిస్ట్రార్ అర్చనరెడ్డిలు అభినందించారు. భవిష్యత్‌లో మరిన్ని పోటీల్లో పాల్గొని బహుమతులు సాధించాలని ఆకాంక్షించారు.

ఎయిడ్స్ అంటువ్యాధి కాదు

మడికొండ: ఎయిడ్స్ వ్యాధి అంటువ్యాధి కాదని అంటించుకునే వ్యాధి అని హెచ్ఈఓ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం జిల్లా ఎయిడ్స్ నివారణ సంస్థ, వార్డు ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు స్పందన కళారంజని కళాకారులతో హెచ్ఐవీ, ఎయిడ్స్ వ్యాధులపై కళాజాత కార్యక్రమాన్ని మడికొండ చౌరస్తాలో నిర్వహించారు. కళాకారులు ఆట, పాటలతో ప్రజలకు అవగాహన కల్పించారు.

సన్మానం



మడికొండ: నూతన సంవత్సరం సందర్భంగా మంగళవారం నవయుగ విద్యా సంస్థల అధినేత గోపు లింగారెడ్డిని ఉపాధ్యాయులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా లింగారెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ శాలువతో ఘనంగా సన్మానించారు. సుధాకర్, తుల రవి, మన్నె చంద్రయ్య పాల్గొన్నారు.

బెస్ట్ రీజియన్ చైర్మన్‌గా డాక్టర్ పృథ్వీరాజ్

కేయూ క్యాంపస్: వాసవి క్లబ్ బెస్ట్ రీజియన్ చైర్మన్‌గా అవార్డు -2023 సంవత్సరానికి వాసవిక్లబ్ ఇంటర్నేషనల్ కాకతీయ యూనివర్సిటీ అసిస్టెంట్ రిజిస్ట్రార్ డాక్టర్ వల్లాల పృథ్వీరాజ్‌కు లభించింది. వరంగల్‌కు చెందిన పృథ్వీరాజ్ 2023లో వాసవి క్లబ్ రీజినల్‌లోని క్లబ్‌ల ద్వారా అందించిన సేవలకు గత నెల 30న వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సంస్థ ప్రకటించింది. బెస్ట్ రీజియన్ చైర్మన్‌గా అవార్డును ఈనెల 1న రాత్రి వాసవి క్లబ్ భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో అవార్డును క్లబ్ జిల్లా గవర్నర్ రవ్వాగీత చేతులమీదుగా అందుకున్నారు. పృథ్వీరాజ్ తన రీజినల్ వాసవి క్లబ్‌ల ద్వారా గత ఏడాది కాలంగా కొందరి పేద విద్యార్థులకు ట్యూషన్ ఫీజు చెల్లింపు, స్పోర్ట్స్ మీట్, విద్యార్థులకు పలువురికి నైపుణ్యశిక్షణ కార్యక్రమాలు, పుస్తకాలు, యనిఫాంల పంపిణీ, ర్యాంకులు సాధించిన వారికి ప్రోత్సాహకాలు అందజేశారు. పృథ్వీరాజ్‌ను మాజీ మేయర్ గుండా ప్రకాశ్‌రావు, 2024 గవర్నర్ గంపా సాంబమూర్తి, మల్యాల వీరయ్య, ప్రొఫెసర్ వెంకటనారాయణ, తాళ్లపెల్లి వాసుదేవులు, పల్లెర్ల వీరన్న, పుల్లూరు కిషోర్, జి సత్యనారాయణ రావు నాగభూషణం, పలువురు అభినందించారు.



అవార్డు అందుకుంటున్న పృథ్వీరాజ్

పెట్రోల్‌బంకులకు పోటెత్తిన వాహనదారులు



కాశిబుగ్గ : వరంగల్ నగరంలోని పెట్రోల్ బంకులకు వాహనదారులు మంగళవారం సాయంత్రం ఒక్కసారిగా పోటెత్తారు. ట్యాంకర్ డ్రైవర్ల ఆందోళనతో పెట్రోలు సరాఫరా నిలిచిపోతుందనే వార్తలు సోషల్ మీడియాలో రావడంతో వాహనదారులు ఒక్కసారిగా బంకులకు క్యూకట్టారు. దీంతో బంకుల వద్ద రద్దీ నెలకొంది. భారీగా బంకుల సమీపంలో రోడ్లపై ట్రాఫిక్ సమస్యలు ఏర్పడ్డాయి.